విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 8, నవంబరు -2024 4 పేజీలు

శివలీలాతరంగిణి సప్తాహం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: పద్యసారస్వత పరిషత్ నెల్లూరు జిల్లా శాఖ వారి నేతృత్వంలో శ్రీ చక్రాలవారి ట్రస్ట్ సహకారంతో నెల్లూరు పొగతోట లోని ఆదిశంకర ఆనంద నిలయం లో"శివలీలాతరంగిణి " సప్తాహం లో 2వ రోజు గురువారం "శివతత్వం" గురించి విశ్రాంత సీనియర్ లెక్చరర్ పోలవరపు లక్ష్మీ నరసింహారావు ఉపన్యసించారు. "ఆదిమధ్యాన్తరహితుడు" శివుడు అనియు,దృశ్యమయ శివలింగం ప్రకృతీపురుషుల కలయిక అని పేర్కొన్నారు. శివుడు లోకేశ్వరుడే కాక నిజభక్త లోకేశ్వరడన్నాడు. మహాశివుని రూపాన్ని పరిశీలించి అర్థం చేసుకొంటే శివతత్వం అవగతమౌతుందనియు "అంతాశివ మయమే" అనితెలుస్తుందన్నారునేటిసభకు సభాసంచాలకులుగా విద్వాన్ సూరం చంద్రశేఖరం సభాధ్యక్షులుగా డా. శింగరాజు శ్రీరామ కృష్ణప్రసాదరావు,సభాపోషకులుగా శనగవరపు సత్యనారాయణ రావు వ్యవహరించిరి. పై సభలో నలుబోలు బలరామయ్య నాయుడు, చక్కిరాల జయప్రసాద్, అన్నవరపు సత్యనారాయణ, కోట శ్రీరామమూర్తి, స్వామి సమయానంద నాథ, శతావధానికొండపి మురళీకృష్ణ, ఊరిబిండి వెంకట సుబ్రహ్మణ్యం శాస్త్రి , మావిళ్లపల్లి కాంతారావు రమాదేవి,గోవిందరావు ,మొదలగు సాహితీ ప్రియులు, పండితులు సభలో పాల్గొన్నారు

ఎమ్మెల్యే ఆవిష్కరించునున్న శిలాఫలకం దిమ్మె ధ్వంసం

ఏ కార్యక్రమమైనా మా అనుమతి ఉండాలి :మాలేపాటి
- అధికారులను భయభ్రాంతులకు గురిచేసిన వైనం
-అభివృద్ధిని అడ్డుకోవడంపై తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం

విశాలాంధ్ర-దగదర్తి : మండలంలో నిర్మించనున్న మూడు సిమెంటు రోడ్లకు సంబంధించి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు ఆయన అనుచరులు ధ్వంసం చేశారు. దగదర్తి మెయిన్ రోడ్డు నుండి దగదర్తి తహసిల్దార్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్లను కలుపుతూ కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఈ మూడు సిమెంట్ రోడ్లకు శనివారం ఉదయం శంకుస్థాపన చేయనుండగా శిలాఫలకాన్ని గురువారం ధ్వంసం చేశారు. స్థూపాన్ని నిర్మిస్తున్న మేస్త్రిని భయభ్రాంతులకు గురి చేసి, మా దగదర్తి మండలంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం లేదని, కాదని చేపడితే ఇలాంటి గతే పడుతుందని హెచ్చరించారు. ఇక్కడ ఎవరూ ఎలాంటి పనులు చేయవలసిన అవసరం లేదని, ఏదైనా మా ఆజ్ఞ ప్రకారమే చెయ్యాలంటూ భయభ్రాంతులకు గురి చేశారు. ఎవరికి ఏ పని చేసి పెడుతున్నా మాకు తెలియాలని, మండలంలో అధికారులను

2

108 అంబులెన్సుల నిర్వహణలో అరబిందో భారీ కుంభకోణం: ఎమ్మెల్యే సోమిరెడ్డి విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వందల మంది అమాయకుల ప్రాణాలు బలితీసుకున్న అరబిందో కంపెనీ యాజమాన్యంపై ఐపీసీ302 సెక్షన్ కింద కేసులు నమోదు చేయాలి. అరబిందో కంపెనీ అరాచకాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని సర్వేపల్లి శాసన సభ్యులు తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి విమర్శించారు. నెల్లూరులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ108 అంబులెన్సుల నిర్వహణకు సం బంధించి ప్రభుత్వం తమకు141 కోట్లుచెల్లించాలని అర బిందో కంపెనీ చెబుతోంది. అరబిందో కంపెనీ ఏ2 విజయసాయిరెడ్డి వియ్యంకుడు రాంప్రసాద్ రెడ్డి, తన అల్లుడు రోహిత్‌కు చెందినదివైసీపీ ప్రభుత్వంలో 108 బాధ్యతలను చేజిక్కించుకున్న అరబిందో కంపెనీ వందల కోట్లు దోచుకుని ఎంతో మంది అమాయకుల ప్రాణాలు తీసిందన్నారు. ప్రాణాపాయంలో ఉన్న వారిని సకాలంలో ఆస్పత్రులకు తరలించడంలో అరబిందో కంపెనీ విఫలమైందన్నారు. గోల్డెన్ అవర్పాటించడంలో ఫెయిల్ అయిందనికాగ్ నివేదిక గతంలోనే స్పష్టం చేసింది. 108 అంబులెన్సునిర్వహణలో అరబిందో కంపెనీ వైఫల్యాన్ని కాగ్ బట్టబయలు చేసిన తర్వాత అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని సోమిరెడ్డి ఆరోపించారు. గోల్డెన్ అవర్ పాటించకుండా అమాయకుల ప్రాణాలు బలితీసేందుకు108అంబులెన్సులు ఎందుకు వందల కోట్ల అక్రమ సంపాదన కోసం పేదల ప్రాణాలను బలి తీసుకున్న అరంబిందో కంపెనీ యాజమాన్యంపై ఐపీసీ 302 సెక్షన్ కింద హత్య కేసు నమోదు చేయాలి. 2011 నుంచి 2016 వరకు108 అంబులెన్సుల నిర్వహణ బాధ్యతను జీవీకే సంస్థ సమర్ధవంతంగా నిర్వహించింది. అప్పట్లో అధికారంలోని టీడీపీ ప్రభుత్వం 2016 నుంచి 2021 వరకు కూడా అదే సంస్థను పొడిగిం చింది. వైసీపీ అధికారంలోకి రాగానే జీవీకే సంస్థతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని ఒక జీఓ ద్వారా బల వంతంగా రద్దుచేసింది. జీవీకే సంస్థ చేసుకున్న ఒప్పం దం ప్రకారం ఒక్కో అంబులెన్సుకు నెలకు 1.31 లక్షలు అయితే అరబిందో కంపెనీకి 1.78 లక్షలు చెల్లించారు. కొత్త అంబులెన్సుకు అయితే నెలకు 2.21 లక్షలకు పెంచారు. నిర్వహణ ఖర్చుల్లో చేసిన ఈ మార్పులతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై 800 కోట్లకు పైగా భారం పడింది. ఎవడబ్బ సొత్తు అని అరబిందో కంపెనీకి దోచిపెట్టారు. అరబిందో కంపెనీపై అంత ప్రేమ ఎందుకు. ఏ2 విజయసాయిరెడ్డి వియ్యకుండి కంపెనీకి ప్రజల సొత్తును దోచిపెట్టేందుకు అర్నెళ్లలో 6 జీఓలు ఇచ్చారు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ పర్యవేక్షణలో ఉన్న 108 అంబులెన్సులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది. రాజశేఖర్ రెడ్డి ఎవరని ప్రత్యేక జీఓ ద్వారా ఆరోగ్యశ్రీ డిప్యూటీ

2

గ్యాస్ కనెక్షన్ గల ప్రతి ఒక్కరూ ఈకెవైసి

విశాలాంధ్ర-నెల్లూరు : గ్యాస్ కనెక్షన్ గల ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఈ కెవైసి (ఆధార్ అనుసంధానం) చేయించు కోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అన్నారు. కెవైసి చేయకపోతే దీపం - 2 పథకానికి అనర్హులు అవుతారనేది కేవలం అపోహ మాత్రమేనన్నారు. గురువారం దీపం - 2 పథకం గురించి జాయింట్ కలెక్టర్ ప్రత్యేక పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. గ్యాస్ కనెక్షన్ గల వారు ఈ కె వై సి చేయకపోతే దీపం - 2 పథకానికి అనర్హులు అవుతారనేది అపోహ మాత్రమేనని, ఇందులో ఎటువంటి నిజం లేదన్నారు. అదేవిధంగా గతంలో దీపం - 1 పథకంలోని లబ్ధిదారులు, ఉజ్వల, సి యస్ ఆర్, జనరల్ క్యాటగిరి అందరూ ప్రస్తుత పథకానికి అర్హులేనన్నారు. జిల్లాలో ఉన్నటువంటి గ్యాస్ కనెక్షన్ కలిగిన 8,41,784 మంది ఈ కె వై సి తప్పిని సరిగా చేయించుకోవాలన్నారు. ఇందుకు ఆయా గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్స్ వద్ద ఉన్న మొబైల్ ద్వారా చేయించుకోవచ్చన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఉచిత సిలిండర్ కొరకు 99, 837 మంది బుకింగ్ చేసుకున్నారని, ఇందులో 59,937 మందికి సిలిండర్ డెలివరీ చేసి, సబ్సిడీ మొత్తాన్ని వారి అకౌంట్లలో జమ చేయడం జరిగిందన్నారు. వారి మొబైల్ కు సబ్సిడీ మొత్తం జమ అయినట్టుగా మెసేజ్ కూడా వస్తుందన్నారు. దీపం - 2 పథకం గురించి ప్రజల అనుమానాలు నివృత్తి చేసేందుకు 1967 కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేశామన్నారు. అదే సమయంలో స్థానిక సచివాలయాల ద్వారా నేరుగా వారి సమస్యల గురించి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

8 మందిని కన్నారు..ఒకరిని అమ్మకానికి పెట్టారు..!

విశాలాంధ్ర -కావలి : ఒక జంటకు 8 మంది మగ పిల్లలు. వారిలో మూడు నెలల మగ బిడ్డ ను అమ్మకానికి రూ. 1.10 లక్షలకు అమ్మకానికి పెట్టారు. అయితే కొనేవారు కొంచం జాగ్రత్త పడటంతో పోలీసులకు దొరికి పోవడంతో వారు కౌన్సిలింగ్ ఇవ్వడంతో ఎటు వాళ్లు అటు వెళ్లి పోయారు. సంచారం చేస్తూ తిరుగుతూ ఉండే దాసు, కోటమ్మ అనే దంపతులు ఏ ఊరికి పోతే ఆ ఊరిలో కొత్త పేర్లు చెబుతుంటారు. వారికి ఎనిమిది మంది మగ సంతానం. ఒక్కో ఊరులో వారం రోజులు ఉంటారు. చెట్టు నీడలోనే తలదాచుకుంటూ ఉంటారు. తర్వాత మరో ఊరికి వెళ్లి పోతుం టారు. అలా ఒక్కో ఊరికి వెళ్లినప్పుడు పరిచయం ఏర్పరచుకున్న వ్యక్తులను కలుసుకుంటుంటారు. అలాగే ఒక్కోసారి వారి వద్ద కూడా తలదాచుకుంటుంటారు. అలా కావలిలోని ముసునూరు బీఈడీ కాలేజీ వద్ద ఉన్న ప్రాంతానికి వస్తూ పోతుండే ఈ జంట దాసు, కోటమ్మ అనే పేర్లు చెబుతుంటారు. కాగా వారం రోజుల క్రితం కావలికి వచ్చిన ఈ జంట కావలిలోని బీఈడీ కాలేజీ ప్రాంతంలో వారికి పరిచయం ఉన్న వ్యక్తులతో, అక్కడే ఉన్న చెట్టు నీడలో ఉంటున్నారు. వారు ఒక వ్యక్తి కి తమ మూడు నెలల మగ బిడ్డను అమ్మేస్తామని చెప్పారు. దీంతో ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి అనే వ్యక్తి కి పెళ్లై 20 ఏళ్లు అవుతున్నా పిల్లలు లేరని, ఒక బిడ్డను దత్తతు తీసుకొని సాక్కోవాలనే ఆలోచనలను చాలా మందికి చెప్పాడు. దీంతో కావలిలో మగ బిడ్డ అమ్మకం చేసే విషయం తెలియడంతో కావలికి చేరుకున్నాడు. బిడ్డను రూ. 1.10 లక్షలకు అమ్ముతామని చెప్పడంతో పాటు దంపతుల వ్యవహారశైలి పట్ల అనుమానం వచ్చిన బిడ్డను తీసుకుపోవడానికి వచ్చిన వ్యక్తి రేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు అడిగాడు. బిడ్డను అమ్మకానికి పెట్టిన దంపతులకు కనీసం ఆధార్ కార్డు కూడా లేదు. అలాగే పిల్లలందరికీ కూడా ఆధార్ కార్డు కూడా లేదనే విషయం బయట పడింది. ఈ నేపథ్యంలో సమాచారం కావలి వన్ టౌన్ పోలీసులకు చేరింది. పోలీసులు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు శిశు సంక్షేమ శాఖ అధికారులను పిలిపించారు. పిల్లలను పోషించడం భారంగా ఉంటే నలుగురు పిల్లలను ప్రభుత్వానికి అప్పగిస్తే పోషిస్తుందని బిడ్డను అమ్మకానికి పెట్టిన దంపతులకు కావలి వన్ టౌన్ సీఐ ఎండీ. ఫిరోజ్, ఎస్ఐ ఎస్.సుమన్ లు చెప్పారు. కానీ దంపతులు అందుకు అంగీకరించలేదు. తమ బిడ్డలను తామే పోషించుకుంటామని పోలీసులకు చెప్పి వెళ్లిపోయారు. ఎనిమిది మంది సంతానం దంపతులు ఎటో వెళ్లిపోయారు.

రూ.80 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనులు

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ వెల్లడి

విశాలాంధ్ర నెల్లూరు జిల్లా బ్యూరో : జిల్లాలో సుమారు 80 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద పలు అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ చెప్పారు. గురువారం కలిగిరి, వింజమూరు, జలదంకి మండలాల్లో పర్యటించిన కలెక్టర్, ఉపాధి హామీ పనులు జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. తొలుతకలిగిరిమండలం వెలగపాడు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న క్యాటిల్ షెడ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారుడితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద మంజూరై సాగులో ఉన్న నిమ్మ తోటను కలెక్టర్ పరిశీలించారు. నిమ్మ తోట పంటకాలం, దిగుబడి,మార్కెటింగ్,ఆదాయం మొదలైన విషయాలను రైతు వినోదమ్మను అడిగి తెలుసుకున్నారు. ఈ నిమ్మ తోటకు డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వింజమూరు మండలం నంది గుంటలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. నంది గుంటలోని అంగన్వాడీ ప్రీ ప్రైమరీ కేంద్రాన్ని సందర్శించి పలు రిజిస్టర్లు తనిఖీ చేశారు. విద్యార్థుల బరువు, ఎత్తు పరిశీలించారు. మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులు కలిసి భోజనం చేశారు. అనంతరం ??జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారంలో అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనులు వేగంగా జరుగుతున్నాయని, 80 కోట్లతో సిమెంట్ రోడ్లు, మినీ గోకులాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ పనులన్నీ కూడా రెండు నెలల్లో పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. 1300 పైగా మినీ గోకులాలు చేసామని, సుమారు వందకు పైగా పూర్తి అయినట్లు కలెక్టర్ చెప్పారు. మిగిలినవి కూడా త్వరలో పూర్తి చేసి పశువుల సంరక్షణకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో ఎక్కువ మంది కూలీలు పాల్గొనేలా అందరూ అవగాహన కల్పించాలని, దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కువగా మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. జిల్లాలోని 500 అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మొదలయ్యాయని, మరుగుదొడ్ల మరమ్మతులు, నూతన మరుగుదొడ్ల మంజూరు చేపడుతున్నట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక దృష్టి సారించాయని, ఇప్పటికే జిల్లాలో 2800కు పైగా రకరకాల పనులకు మంజూరు ఉత్తర్వులు ఇచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ పనులన్నీ కూడా వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ

2

అరబిందో భారీ కుంభకోణం: ఎమ్మెల్యే సోమిరెడ్డి విమర్శ

(మొదటి పేజీ తరువాయి)
సీఈఓగా నియమించారు. మరో జీవోతో ఉద్యోగోన్నతి కల్పించారు. జగన్మోహన్ రెడ్డికి తోడుగా ఏ2 విజయసాయిరెడ్డి జైలులో ఉండి దోచుకోవడానికి సలహాలు చెప్పాడని, చెత్త భాషతో సోషల్ మీడియాలో విమర్శలు చేస్తాడని ప్రజల సొత్తుఅప్పనంగాదోచిపెడతారా,విజయసాయి రెడ్డి వియ్యకుండి కంపెనీ కోసం విచ్చలవిడిగా జీఓలు ఇచ్చి ప్రజల సొత్తు దోచిపెట్టడం క్షమించరాని నేరంఅరబిందో కంపెనీ ముసుగులో జరిగిన అరాచకాలపై విచారణ జరపాలని మా ప్రభుత్వాన్ని కోరుతున్నాను108 అంబులెన్సుల నిర్వహణ విషయంలో గోల్డెన్ అవర్ పాటించడంలో విఫలమైన ఆ సంస్థపై హత్య కేసు నమోదు చేయాల్సిందే ఎంత మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారో తేల్చాలి. అంబులెన్సుల ట్రిప్పుల నమోదు విషయంలోనూ అక్రమాలు జరిగాయిఐదేళ్లలో జరిగిన భారీ దోపిడీపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని సోమిరెడ్డి డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే ఆవిష్కరించునున్న శిలాఫలకం దిమ్మె ధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)
సైతం బెదిరిస్తున్నారని సమాచారం.ఒక ఎమ్మెల్యే శంకుస్థాపన చేయవలసిన స్థూపాన్ని మాలేపాటి అనుచరులు ధ్వంసం చేయడం పట్ల కార్యకర్తలు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు శర వేగంగా జరుగుతుంటే, దగదర్తిలో మాత్రం అడ్డుకోవడం పట్ల కార్యకర్తలు మండిపడుతున్నారు. తమ ప్రాంతంలోకి రావాలంటే తమ అనుమతి కావాలంటూ అహంకారం ప్రదర్శిస్తున్న మాలేపాటి పై చర్యలు తీసుకోవాలని, మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వెంటనే జరిగేటట్లు చూడాలని కార్యకర్తలు టిడిపి అధిష్టానానికి మొరపెట్టుకుంటున్నారు.

రూ.80 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

వంశీకృష్ణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగా భవాని, పంచాయతీరాజ్ ఎస్ ఈ అశోక్ కుమార్, కలిగిరి ఎంపీడీవో ప్రత్యూష, తాసిల్దార్ రవీంద్రబాబు, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, పలువురు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బౌద్ధ దీక్ష సభ కరపత్రం ఆవిష్కరణ

అంబేద్కర్ బౌద్ధ దీక్ష రోజును జయప్రదం చేయండి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : నవంబర్ 24న ప్రకాశం జిల్లా ఒంగోలు అంబేద్కర్ భవన్ లో "బౌద్ధ దీక్షా ఉత్సవం " జరుగుతుంది ఈ సభ కరపత్రమును నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణములోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద ఆవిష్కరణ పలు బౌద్ధ, అంబేద్కర్ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. సభకు పలు బౌద్ధ,అంబేద్కర్, బహుజన నాయకులను ఆహ్వానించుటకు విచ్చేసిన బిఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు వెలిచెర్ల హరిబాబు మాట్లాడుతూ భారతావని బౌద్ధం ప్రబోధించిన త్రిసరణాలు, అష్టాంగ మార్గాలు, పంచశీల నియమాల ప్రకారం ఆధ్యాత్మిక తాత్విక చింతనలతో అభివృద్ధి చెందాలని అందులకు అంబేద్కరిస్టులు, బుదిస్టులు అందరూ ఏకం కావాలని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ధమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు ఉపాసకులు గాండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ బుద్ధిష్టు కాని వాళ్ళు ఎవరు అంబేద్కర్ లిస్టులు కాలేరని బౌద్ధం సమ సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని అందరూ బౌద్ధాన్ని ఆశ్రయించిన రోజున భారతదేశం సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వీకరించిన బౌద్ధాన్ని ఆచరించుటకు అంబేద్కర్ వాదులందరూ ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సభా కార్యక్రమంలో బి యస్. ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, కె. కె. బోధి, బి. రాజేష్, కె. అనీల్,ఏడ్లూరి మహేష్ నాగ, న్యాయవాదులు ముప్పవరపు కిషోర్, పోకూరి కోటయ్య,ధమ్మచక్రబుద్ధవిహారఅధ్యక్షులు అల్లు వెంకటేశ్వర్లు, ఏపిడి మాజీ అధ్యక్షులు గేరా చిరంజీవి, ఉపాధ్యాయులు షేక్ అబ్దుల్లా, రాళ్లపాడు రైతు కూలీ సంఘం వ్యవస్థాపకులు సుభాని, అంబేద్కర్ వాది సురేష్, శ్రీనగర్ కాలనీ అంబేద్కర్ సంఘ నాయకులు సూర్యం తదితరులు పాల్గొన్నారు. 2024 నవంబర్ 24న జరిగే ఈ 68వ ధమ్మదీక్షా ఉత్సవంలో థమ్మ మిత్రులు,ప్రజాస్వామిక వాదులు,అంబేద్కర్ -బుద్ధ అభిమానులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ముమ్మరంగా అభివృద్ధి కార్యక్రమాలు : కలెక్టర్

విశాలాంధ్ర-కలిగిరి/ వింజమూరు/జలదంకి : జిల్లాలో సుమారు 80 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద పలు అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ చెప్పారు.గురువారం ఉదయం కలిగిరి, వింజమూరు, జలదంకి మండలాల్లో పర్యటించిన కలెక్టర్, ఉపాధి హామీ పనులు జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. తొలుత కలిగిరి మండలం వెలగపాడు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న క్యాటిల్ షెడ్ (మినీ గోకులం) పనులను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారుడితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద మంజూరై సాగులో ఉన్న నిమ్మ తోటను కలెక్టర్ పరిశీలించారు. నిమ్మ తోట పంటకాలం, దిగుబడి, మార్కెటింగ్, ఆదాయం మొదలైన విషయాలను రైతు వినోదమ్మను అడిగి తెలుసుకున్నారు. ఈ నిమ్మ తోటకు డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వింజమూరు మండలం నంది గుంటలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. నంది గుంటలోని అంగన్వాడీ ప్రీ ప్రైమరీ కేంద్రాన్ని సందర్శించి పలు రిజిస్టర్లు తనిఖీ చేశారు. విద్యార్థుల బరువు, ఎత్తు పరిశీలించారు. మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులు కలిసి భోజనం చేశారు.అనంతరం జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారంలో అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనులు వేగంగా జరుగుతున్నాయని, 80 కోట్లతో సిమెంట్ రోడ్లు, మినీ గోకులాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ పనులన్నీ కూడా రెండు నెలల్లో పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. 1300 పైగా మినీ గోకులాలు చేసామని, సుమారు వందకు పైగా పూర్తి అయినట్లు కలెక్టర్ చెప్పారు. మిగిలినవి కూడా త్వరలో పూర్తి చేసి పశువుల సంరక్షణకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో ఎక్కువ మంది కూలీలు పాల్గొనేలా అందరూ అవగాహన కల్పించాలని, దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కువగా మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. జిల్లాలోని 500 అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మొదలయ్యాయని, మరుగుదొడ్ల మరమ్మతులు, నూతన మరుగుదొడ్ల మంజూరు చేపడుతున్నట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక దృష్టి సారించాయని, ఇప్పటికే జిల్లాలో 2800కు పైగా రకరకాల పనులకు మంజూరు ఉత్తరం ఇచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ పనులన్నీ కూడా వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ వెంట కావలి ఆర్డిఓ వంశీకృష్ణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగా భవాని, పంచాయతీరాజ్ ఎస్ ఈ అశోక్ కుమార్, కలిగిరి ఎంపీడీవో ప్రత్యూష, తాసిల్దార్ రవీంద్రబాబు, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, పలువురు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

రేపటి నుండి ప్రజా సమస్యలపై ప్రజాపోరు - సీపీఎం

విశాలాంధ్ర -కావలి : సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు రేపటి నుండి పట్టణంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరు కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వారం రోజుల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. అందుకు సంబంధించిన కరపత్రాలను ఈరోజు సిపిఐఎం పార్టీ ఆఫీసులో నాయకులు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెరిగిన నిత్యావసర ధరలు, కరెంటు చార్జీలు తగ్గించాలని, ఉచిత ఇసుకను అమలు చేయాలని పట్టణ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇంకా అనేక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని చివరి రోజు 14వ తేదీన ప్రజలతో సమీకరించి ఆందోళన చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.కృష్ణ మోహన్, జి. మధుసూదన రావు, బి.కృష్ణయ్య, వి.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా కందుకూరు డివైఎస్పీని కలిసిన బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : నూతనంగా కందుకూరు డివిజన్ కు డివైఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యం ని ఆయన కార్యాల యంలో మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. కందుకూరు నియోజకవర్గంలోని పలు సమస్య లపై విన్నవించి పరిశీలించి తగిన న్యాయం చేయాలని కోరారు. ముఖ్యం గా కందుకూరు నియోజకవర్గంలోని సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదు చేస్తున్న కేసులను పరిశీలించి వారిపై అక్రమ కేసులు నమోదు చేయకుండా తగిన చర్యలు,జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలించేటప్పుడు అతివేగం తోటి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఈ మధ్యకాలంలో గుండ్లపాలెం ఎస్సీ కాలనీలో అతివేగంగా వెళుతున్న ఇసుక ట్రాక్టర్ ఒకతని తొక్కించటం ద్వారా కాలు విరిగిన సంఘటన కూడా జరిగి ఉన్నది. ఇసుక తరలించేటప్పుడు వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకొని రవాణా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి ని కోరడం జరిగినది. అదేవిధంగా నియోజకవర్గంలో పర్మినెంట్ రేషన్ షాప్ డీలర్లను పోలీసుల ద్వారా ఒత్తిడి చేసి స్వాధీనం చేసుకోవాలని చేస్తున్న ప్రయత్నాలను కూడా సరైన విధానంలో లేవని వాటిని కూడా పరిశీలించి రేషన్ షాపు పర్మినెంటు డీలర్ల మీద ఒత్తిడి లేకుండా చూడాలని డీఎస్పీ గారికి విజ్ఞప్తి చేయడం జరిగినది. డివైఎస్పీ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా డివైఎస్పీని కలిసిన వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య, రాష్ట్ర నాయకులు గణేష గంగిరెడ్డి, న్యాయవాది ముప్పవరపు కిషోర్, వైఎస్ఆర్సిపి నాయకులు చీమల వెంకటరాజా, రేణమాల అయ్యన్న, దగ్గుమాటి కోటయ్య, షేక్ రహీం, షేక్ బికారి, గోగినేని రామాంజనేయులు,షేక్ అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్

విశాలాంధ్ర-నెల్లూరు : కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు భక్తవత్సల నగర్ లోని జనహిత వాత్సల్య అనాథ శరణాలయానికి రూ. 2 లక్షల విలువైన ఎనిమిది ఎలక్ట్రికల్ కుట్టు మిషన్లను స్టేట్ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ లేఖ మీనన్ గురువారం పంపిణీ చేశారు. అలాగే జొన్నవాడలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మ వారి ఆలయానికి రూ. 60వేలు విలువైన మినరల్ వాటర్ కూలర్ ను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ శేషగిరి, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, జనహిత వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కావలి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర- కావలి రూరల్: అల్లూరు మండలం ఇసుక పల్లి పంచాయతీ వైసీపీ నాయకులు కొండూరు శ్రీనివాసులు ఇటీవల కాలంలో పాముకాటుకు గురై హాస్పిటల్ నందు చికిత్స పొంది నెల్లూరులోని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా గురువారం కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

కనుల పండువగా అయ్యప్ప పడిపూజ

విశాలాంధ్ర-జలదంకి : స్థానిక జానకి రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం కనుల పండువగా జరిగింది. అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఆలయ ప్రాంగణంలో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ, గురు స్వాములు రామచంద్రారెడ్డి మహాదేవరెడ్డి రామిరెడ్డి రాజశేఖర్రెడ్డి అయ్యప్ప సాతిరెడ్డి రఘురామిరెడ్డి కన్నస్వాములచే అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి అయ్యప్పపడిని వెలిగించారు.

అమరవీరుల స్ఫూర్తితో భూమి పోరాటాలు తీవ్రతరం చేయాలి-డిపి పోలయ్య

విశాలాంధ్ర-రాపూరు: అమర వీరుల స్ఫూర్తితో భూమి పోరాటాలు తీవ్ర తరం చెయాలి అనిసిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి.పి. పోల య్య తెలిపారు.సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సైదా పురంలోని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యాల యంలో అమరవీరుల వర్థంతి సభ నిర్వహించారు. ఆ సభకు కె.రమేష్ అధ్యక్షత వహిం చారు.ఈసందర్భం గా సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి.పి. పోలయ్య మాట్లాడుతూ భారత విప్లవ ఉద్య మంలో భూమి కోసం,భుక్తి కోసం, పేదప్రజల విముక్తి కోసం తమ నిం డు ప్రాణాలు అర్పించిన కామ్రేడ్. చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటే శ్వర రావు, తరిమిళ నాగిరెడ్డికి విప్లవ జోహార్లు అర్పించారు.దేశంలో నిరుద్యోగం, పేదరికం, ఆకలి చావులు, ఆత్మహత్యలు, ఆర్థిక అంత రాలు పెరిగిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతున్నాయన్నారు.2047 నాటికి 'వికసిత్ భారత్'గా వృద్ధి చెందుతుందని గొప్పలు చెప్పడం తప్ప నేటికీ ఆకలి సూచీలో మన దేశం 105వ స్థానంలో ఉండటం గమనించాల్సిన విషయమన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను రాజీలేని పోరాటాలతో ప్రతిఘటిస్తూ సుదీర్గ కాలంగా కామ్రేడ్. చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కె.రమేష్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్.అంకయ్య, ఐ.యఫ్.టి.యు జిల్లా నాయకులు కె.చెంగల్‌రావు, అఖిల భారత రైతుకూలీసంఘం జిల్లా నాయకులు పందిటి వెంకటయ్య, వై.సుధాకర్, సి.హెచ్.రవి, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుకపాలెంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కొండాపురం : మండలంలోని సాయి పేట పంచాయతీ పరిధిలో ఉన్న ఇసుక పాలెం గ్రామ టిడిపి నేత దామా మస్తానయ్య ప్రథమ వర్ధంతి నీ పురస్కరించుకొని కుమారుడు దామ చిన్నబాబు శివ బాబు గురువారం రక్తదాన శిబిరం నేర్పాట్లు నిర్వహించారు ఈ శిబిరాన్ని కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో నిర్వహించారు ఈ శిబిరానికి అపూర్వ స్పందన లభించింది గ్రామంలో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు ఈ సందర్భంగా దామ శివ బాబు మాట్లాడుతూ తన తండ్రి స్మృతికి గుర్తుగా ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని ఆయన అన్నారు అలాగే తనకు సహకరించిన గ్రామస్తులకు పలు గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దామ మహేష్ టిడిపి సీనియర్ నాయకులు గంట నరసింహులు గుడవలురు సొసైటీ అధ్యక్షుడు కుంకుమోహన్ బొల్లినేని వెంకటరమణయ్య తదితరులు ఉన్నారు .

అన్నగారి పాలెంలో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర- కావలి రూరల్: అన్నగారిపాలెం పంచాయతీలో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. మంత్రి నారాయణ సహకారం తో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణ రెడ్డి ఆశీస్సులతో అన్నగారి పాలెం టీడీపీ కార్యకర్తల ఆధ్వర్యంలో నారాయణ హాస్పిటల్ డాక్టర్ ల ద్వారా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి షేక్ అబ్దుల్ సమద్,టీడీపీ నాయకులు పులు సుధాకర్, పులి రమేష్, మావిల్లా వెంకటరమణయ్య మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర -కావలి : గెలుపే లక్ష్యంగా ఆత్మ విశ్వాసంతో క్రీడల్లో పోటీ పడాలని డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం రెండవ రోజు డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో అండర్ 19, 68వ అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపు ఓటమితో సం బంధం లేకుండా జట్టు విజయమే లక్ష్యంగా పోరాడి ఆసియా క్రీడల స్థాయిలో కబాడీ ఆడేలా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలని సూచిం చారు.చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే వ్యక్తికి మంచి భవిష్యత్తు ఉంటుందనితెలియజేశారు. అలాగే డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న రెండో రోజు అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో హెూరాహెూరీగా జరిగిన సెమీఫైనల్స్ 13 జిల్లాల నుండి వచ్చిన కబాడీ జట్లలో రెండో రోజు భాగంగా 7టీమ్‌లో సెమీఫైనల్స్‌కి ఈస్ట్ గోదావరి వర్సెస్ నెల్లూరు ఫస్ట్ సెమీఫైనల్ జరిగింది. ఈ ఫైనల్లో ఈస్ట్ గోదావరి గెలిచి ఫైనల్‌కి ఎంటర్ అయిందని అండర్ 19 స్కూల్ గేమ్స్ ఆర్గనైజర్ సెక్రెటరీ తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు,టీచర్స్ ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, స్టేట్ కబడ్డీ అబ్జర్వ్, గంగాధర్, నెల్లూరు జిల్లాఅండర్ 19ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.శిరీష్, టోర్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ,వై. సత్యనారాయణ, జేబీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ స్కూల్ చిరంజీవి పిడి, డివి ఎస్ కాలేజీ అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. రమేష్ బాబు, డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్, దాసరి శివసాగర్ కుమార్‌పాల్గొన్నారు.

కిక్ ఫుల్..యాక్షన్ నిల్..!

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండలంలోని పలు గ్రామాల్లో ఏటీఎంలో నగదు డ్రా చేసినట్లు ఎనీ టైం మద్యం (ఏటీఎం) అందుబాటులో ఉంది. గ్రామాల్లో సాయంత్రం అయితే చాలు మద్యం గ్లాసులు గలగల మంటున్నాయి. ఎప్పుడు ఎక్కడ ఎలా గొడవలు జరుగుతాౌ అర్థం గాని పరిస్థితి నెలకొందని పలువురు మహిళలు అంటున్నారు. సంబంధిత అధికారులు అక్రమ మద్యం అమ్మకాలను నివారించాలని వారు విజ్ఞప్తి చేశారు .

పూడికతీత తూముకు చెక్క ఏర్పాటు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు చెరువుకు సంబంధించి పూడికతీత పనులు తూముకు చెక్క ఏర్పాటు చేయడం టిడిపి యువ నేత పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వ ర్యంలో గురువారం చేపట్టడం జరి గింది. మనుబోలు చెరువుకు సంబంధించి తూముకు సోమిరెడ్డి ఆదేశాల మేరకు చెక్క ఏర్పాటు చేశారు. ఏళ్ల తరబడి చెక్క బీడు పడి ఉండడంతో ఎమ్మెల్యే సోమిరెడ్డి దృష్టికి స్థానిక టిడిపి నాయ కులు తీసుకువెళ్లారు, దీంతో ఆయన వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ చూపారు అంతేకాకుండా సాగునీరు పారే కాలువ పూడిక తీత పనులు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి కు రైతులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రైతుల సమస్య దృష్టిలో తీసుకొని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెల్లిన దగ్గర ఉండి సమస్య తీర్చినందుకు పచ్చిపాల రామిరెడ్డి కు మనుబోలు స్థానిక రైతాంగం ధన్యవాదాలు తెలిపారు.

మనుబోలు ఇన్చార్జి తాహసిల్దారుగా వెంకటాచలం

విశాలాంధ్ర-మనుబోలు : మను బోలు ఇంచార్జ్ తాహసిల్దారుగా వెంకటాచలం తాహసిల్దార్ కే. శ్రీని వాసులు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సిహెచ్ సుబ్బయ్య పది రోజులు సెలవు పెట్టారు..దీంతో వెంకటా చలం తాహసిల్దార్ శ్రీని వాసులను ఇన్చా ర్జిగా జిల్లా కలెక్టర్ నియమించారు. రెవె న్యూ గ్రామ సభలు జరుగుతున్న తరుణంలో తాహసిల్దార్ సుబ్బయ్య సెలవుపై సర్వత్రా చర్చ జరుగుతుంది.

రబి శనగ పంటలో నూతన రకాలపై క్షేత్ర ప్రదర్శన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కృషి విజ్ఞాన కేం ద్రం, కందుకూరు సీని యర్ శాస్త్రవేత్త డా. జి. ప్రసాద్‌బాబు, సస్యరక్షణ శాస్త్రవేత్త డా.జ్యోతి ఆద్వర్యంలో శనగ రైతులకు ఉత్తమ యాజమాన్య పద్ద తులపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక దిగుబడులు సాధించడానికి రైతులు నూతన వంగడాలను విత్తుకోవాలని తెలిపారు. ఇందులో బాగంగా నూతన దేశవాళీ రకమైన నంద్యాల గ్రామ్ 776 రకాన్ని మరియు కాబూలీ రకమైన నంద్యాల గ్రామ్ 119 రకాలను రైతులకు పరిచయం చేయడానికి ప్రదర్శనా క్షేత్రాల క్రింద రైతులకు అందజేశారు. నంద్యాల గ్రామ్ 776 రకం 90 నుండి 105 రోజుల పంటకాలం కల్గి, ఎండు తెగులును తట్టుకొని, ఎకరాకు 10 నుండి 12 క్వింటాళ్ళ దిగుబడినిచ్చి యంత్రకోతకు అనువైన రకం అని తెలిపారు. 90 నుండి 100 రోజుల పంటకాలం, లావు గింజ కల్గి ఎకరాకు 8 నుండి 10 క్వింటాళ్ళ దిగుబడినిస్తుందని తెలిపారు. ఎకరాకు 20 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫెట్ వేసుకోవాలని తెలిపారు. ఎండు తెగులు, వేరుకుళ్ళు తెగులు రాకుండా రెండు కిలోల ట్రైకోడెర్మా విరిడి జీవ శిలీంద్ర నాశినిని 90 కిలోలు పశువుల ఎరువు మరియు 10 కిలోల వేపగింజల పిండితో కలిపి, పాలిథీన్ కాగితంతో కప్పి 3 రోజుల కొకసారి నీరు చల్లుతూ, 15 రోజుల తర్వాత ఒక ఎకరా పొలంలో విత్తే ముందు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వెంకటేష్, డా. జ్యోతి, వివేక్ తదితరులు పాల్గొనారు.

శ్రీ షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -మను బోలు: మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మం దిరంలో గురువారం సం దర్భంగా ప్రత్యేక అభిషే కాలు పూజలు నిర్వహిం చారు. మధ్యాహ్నం అన్నప్రసాద సమర్పణ చేశారు. అర్చకులు శ్రీని వాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన పాపన పెంచల నరసయ్య, లక్ష్మమ్మ దంపతులు, కుమారుడు సుమన్, అనిత దంపతులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కావలి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర- కావలి రూరల్ : కావలి రూరల్ మండలం ఆనెమడుగు పంచాయతీ వైఎస్ ఆర్సిపి నాయకులు ముక్కు సురేష్ అమ్మ అనా రోగ్యంతో బాధపడుతూ కావలి పట్టణంలోని ఆనంద్ హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్న సందర్భంగా గురువారం కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శిం చారు. వారి కుటుంబ సభ్యులతో ఆమె ఆరోగ్య పరిస్థితిపైఅరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

లక్ష దీపోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నేటినుంచి నెల్లూరులోని వి.ఆర్.సి మైదానంలో నిర్వహించనున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ ఏర్పాట్లను కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు.ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మైదానం అంతా కలియ దిరుగుతూ ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. పెండింగ్ పనులపై కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తాము రాజకీయాల్లోకి రాకముందు నుంచి గత 8 సంవత్సరాలుగా కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది మరింత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నాసిక్‌లోని త్రయంబకేశ్వర్ ఆలయ నమూనా, అయోధ్య రామాలయం నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు,గంధం సునీల్,విజయసారధి,అర్చకులుపవన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక బృందాలకు రుణాలపై అవగాహన - అదనపు కమిషనర్ నందన్



విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు పొందే వివరాలపై అవగాహన కల్పించి అర్హులైన బృందాలకు రుణాలు మంజూరు చేయించాలని మెప్మా సభ్యులను నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సూచించారు.ఎస్.హెచ్.జి.ప్రొఫైలింగ్ యాప్ (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్) నిర్వహణపై మెప్మా విభాగం సిబ్బందికి నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం, శుక్రవారం శిక్షణా తరగతులను నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ నందన్ మాట్లాడుతూ స్వయం సహాయక బృందాలకు రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ను ప్రతి ఒక్కరు ఇన్స్టాల్ చేసుకుని సభ్యుల వివరాలను అందులో నమోదు చేయాలని సూచించారు. సభ్యుల పూర్తి వివరాలను సేకరించి ఆన్లైన్ విధానంలో యాప్ ద్వారా నమోదు చేసి అర్హులను, అనర్హులను గుర్తించాలని సూచించారు. స్వయం సహాయక బృందాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రుణాల వివరాలు, రాయితీలు, ఇతర సబ్సిడీలు వంటి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కోసం రూపొందించి అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాల వివరాలపై విస్తృతమైన ప్రచారం కల్పించి అర్హులందరికీ రుణాలు అందేలా తోడ్పడాలని అదనపు కమిషనర్ నందన్ సూచించారు. ఈ సమావేశంలో మెప్మా పిడి, రవీంద్ర ,నగరపాలక సంస్థ టి.పి.ఆర్.ఓ. బాలకృష్ణ, మేప్మా సిబ్బంది పాల్గొన్నారు.

జలదంకి మండలంలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-జలదంకి : ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ గురువారం జలదంకి మండలంలో పర్యటించారు. బ్రాహ్మణక్రాక పంచాయతీ పరిధిలోని 9వ మైలు సెంటర్లో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లను పరిశీలించారు. జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడులో భాగంగా అసంపూర్తిగా పనులు జరిగిన పాఠశాల భవనాలను కలెక్టర్ పరిశీలించారు. త్వరితగతిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 9వ మైలు సెంటర్లో తమకు ఇళ్ల స్థలాలు లేవంటూ పలువురు కలెక్టర్కు విన్నవించుకున్నారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ స్థలాలను గుర్తించి అర్హులకు పట్టాలు ఇవ్వాలని ఆర్డీవో వంశీకృష్ణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి గంగాభవాని, ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య,ఎంపీడీవో బ్రహ్మయ్య, తాసిల్దార్ ప్రమీల, ఏపీఓ శ్యామల, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, టిడిపి నాయకులు దగ్గుమాటి మాల్యాద్రి రెడ్డి, బిజెపి నాయకులు ఒంటేరు రాకేష్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేశ్వర్లు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ - విద్యార్థి సంఘాల ఐక్యవేదిక డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: విద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో (ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్బి, వైయస్సార్ స్టూడెంట్ విభాగం, ఎస్ఎస్ఎఫ్) నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ఐక్యవేదిక నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హర్ష, వైయస్సార్ విద్యార్థి విభాగం నగర అధ్యక్షులు శేషు యాదవ్,పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు సునీల్, ఏఐఎస్బి రాష్ట్ర అధ్యక్షులు వివిఎస్ చైతన్య, ఎస్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్. కరిముల్లా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలను విచ్చలవిడిగా ప్రభుత్వ నియమాలను తుంగలో తొక్కి వారి ఇష్టానుసారంగా తరగతులు నిర్వ హిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు వసతి గృహాలకు సంబంధించి ఎటువంటి అను మతులు అవసరం లేదని ఇష్టానుసారంగా వసతి గృహాలను ఏర్పాటు చేసి లక్షల రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేసుకుంటూ బలవంతపు చదువులను విద్యార్థులపై రుద్దుతూ విద్యార్థి మరణాలకు కారణం అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిన్నటి రోజున నెల్లూరు రూరల్ పరిధిలోని ధనలక్ష్మిపురం వద్ద గల విబిఆర్ పాఠశాలలలో ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకుని చనిపోవడానికి కారణం ఆ పాఠశాల యాజమాన్య నిర్లక్ష్య వైఖరి అని విద్యార్థి సంఘాల ఐక్య వేదిక నాయకులు ఆరోపించారు. ఇకనైనా జిల్లా విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న మరియు వసతి గృహాలు నిర్వహిస్తున్న పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి మరలా వేరొక పాఠశాలలో మరొక విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడానికి ముందే జిల్లా యంత్రాంగం స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకొని అటువంటి పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు కోరారు. చనిపోయిన ఆ విద్యార్థి మృతికి సంతాపం తెలియజేస్తూ ఆ విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్బి, వైయస్సార్ స్టూడెంట్ విభాగం,ఎస్ఎస్ ఎఫ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ముద్దుమూడిలో సగంకు పైగా రెవిన్యూ సమస్యలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం చెరుకుమూడి పంచాయతీ ముద్దు ముడి గ్రామంలో సగం కు పైగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని స్థానిక ప్రజలు ఆరోపిం చారు. గురువారం గ్రామంలో రెవెన్యూ అధికారులు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో సగంకు పైగా రెవిన్యూ సమస్యలు ఉన్నాయని మరల సర్వే జరిపించాలని కోరారు. అనంతరం రీ సర్వే డి టి మంజులమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సమస్యల సభలకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి అర్జీలు ఇస్తున్నారని వాటి పరిష్కారానికి 15 రోజుల్లో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు ప్రతి ఒక్కరూ ప్రభుత్వం తలపెట్టిన గ్రామ సభల్లో పాల్గొని తమ రెవెన్యూ సమస్యలను రెవిన్యూ అధికారులకు అర్జీ రూపంలో విన్నవించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ విఆర్ఓ బండి శ్రీనివాసులు గ్రామ టిడిపి నాయకుడు నారాయణ అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు కరేడు విద్యార్థులు

విశాలాంధ్ర - ఉలవపాడు :మండలంలోని కరేడు పాతాళం వెంకటసుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు దొంతు నరసింహారావు తెలియజేశారు. గత నెలలో సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన అండర్ 19 స్కూల్ గేమ్స్ బాల్ బ్యాట్మింటన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దొడ్ల యోషితా మరియు కంబోతు గాయత్రి ఎనిమిదో తరగతి చదువుతున్న కసుకుర్తి నిహాల్ మరియు గద్దె హృదయ సందేష్ ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ఓగుబోయిన శ్రీనివాసులు తెలియజేశారు. వీరు ఈనెల 9వ తేదీ నుండి ఏలూరులో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు ఎంపికైన విద్యార్థులను గురువారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటంగారి బాలేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ కాటబత్తిన కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

శాసనసభ్యులు ఇంటూరి సహకారంతో సీఎం సహాయ నిధి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మండలం బలిజిపాలెం గ్రామానికి చెందిన దారా కళ్యాణి అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యం నిమిత్తం నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లగా వారు ఆపరేషన్ చేయాలని సూచించారు..గ్రామస్తులు, స్థానిక నాయకుల ద్వారా దారా కళ్యాణి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కలిశారు.. తక్షణం ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా ముందుగా ఆపరేషన్ చేయించుకొనుటకు 2 లక్షల రూపాయలకు అనుమతికి మంజూరు పంపించారు... గురువారం కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దారా కళ్యాణికి కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు చేతుల మీదుగా సీఎం సహాయ నిధిని అందజేశారు. ఈ సందర్భంగా దారా కళ్యాణి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బలిజిపాలెం పార్టీ నాయకులు ఏకాంబరం వెంకటరావు, సాధు వేణు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం : సీఐ

విశాలాంధ్ర- కావలి: కావలి డివిజన్ పరిధిలో కావలి మండలం, బోగోలు మండలం, జలదంకి మండలాల్లో మద్యం దుకాణాల వద్ద నుంచి ఎవరైనా మద్యం కొనుగోలు చేసి బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కావలి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం విలేకరులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన చర్చించారు 2024- 2026 సంవత్స రమునకు నూతన మద్యం పాలసీ విధానాలను అనుసరించి కావలి మండలం, బోగోలు మం డలం, జలదంకి మండలాలలో నిర్వహిస్తున్న లైసెన్స్ కలిగిన మద్యం దుకాణాల్లో కచ్చితంగా ఎమ్మార్పీ రేట్లకే మద్యం అమ్మ కాలు జరగాలని హెచ్చరించారు.18 సంవత్సరాలు లోబడి ఎవరికైనా ఈ లైసెన్స్ మద్యం దుకాణాల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాసులు తెలిపారు. అదేవిధంగా అక్రమంగా మద్యం అమ్మ కాలు చేస్తున్న కొందరిపై కొరడా రూలిపించడం జరిగిందన్నారు. కావలి మండలంలో నవంబర్ నెలలో అనాధికారంగా ముగ్గురు వ్యక్తులు అక్రమంగా 38 బాటిల్స్ మద్యం విక్రయాలు చేస్తుండగా పట్టుకొని వారిపై కేసులు నమోదు చేయటం జరిగింది అన్నారు. అదేవిధంగా బోగోలు మండలంలో అనాదికరికంగా మద్యం అమ్ముచున్న 27 మంది వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా జలదంకి మండలంలో అక్రమంగా మద్యం అమ్ముచున్న ఒక వ్యక్తిని పట్టుకొని 11 సీసాలను సీజ్ చేసి అతన్ని అరెస్ట్ చేయటం జరిగింది అన్నారు. ఎవరైనా ప్రభుత్వం నియమ నిబంధనలను ఉల్లంఘించిన లైసెన్స్ దుకాణాలపై చర్యలు తీసుకోవడంలో వెనుకడబోమని కావలి ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.